# సీఎం కేసీఆర్ మానస పుత్రిక హరితహారం



గంభీరావుపేట: అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ పరిశీలిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్

- ఏడు శాతం పెరిగిన అటవీ విస్తీర్ణం
- కరువు లేకుండా సకాలంలో వర్షాలు
- ఆదర్శంగా దశాబ్ది సంపద వనాలు
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి

గంభీరావుపేట, జూన్ 19: ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక హరితహారంతో తొమ్మిదేళ్లలో 7 శాతం అటవీ విస్తీర్ణం పెరిగిందని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద సోమవారం చేపట్టిన దశాబ్ది సంపద వనాల మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లోని 13 ఎకరాల్లో ఇరిగేషన్, ఫారెస్టు, ఈజీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయా శాఖల అధికారులతో కలిసి కొండూరి ప్రారంభించారు. ఫారెస్టు అధికారులు హరితహారంపై ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో చేపట్టిన హరితహారం నేడు సత్ఫలితాలను అందిస్తున్నదన్నారు. దీంతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురుస్తూ బంగారు పంటలు పండుతున్నాయన్నారు. మొక్కలు నాటడమే కాకుండా సంరక్షణ బాధ్యతలు తీసుకుని వనాలుగా పెంచుకోవాలన్నారు. ఇక్కడ ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సర్పంచ్ ఎడబోయిన రాజు, డీఆర్డీవో మదన్‌మోహన్, ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రావు, డీఆర్వో అంజలి, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఆర్‌బీఎస్ కన్వీనర్ రాజేందర్, ఎంపీటీసీ బాలమణి, ఉపసర్పంచ్ శోభారాణి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో రాజశేఖర్, ఏపీవో అరుణ, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, రాజేందర్, గోగు లింగం యాదవ్, చెవుల మల్లేశం, జంగంపల్లి శేఖర్‌గౌడ్, బాల లక్ష్మి, రత్నాకర్, కిశోర్, మహిళా సంఘాల సభ్యులు, అటవీ శాఖ, ఇరిగేషన్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలీలను బీసీ ఆర్థిక సాయం జాబితాలో చేర్చాలి

కలెక్టరేట్, జూన్ 19: పద్మశాలీలను బీసీ ఆర్థిక సాయం జాబితాలో చేర్చాలని కోరుతూ సిరిసిల్ల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బీసీ కులాల్లో అధిక జనాభా కలిగిన పద్మశాలీలను ఈ పథకంలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మహిళా పట్టణాధ్యక్షురాలు కాముని వనిత, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షుడు మోర రవీందర్, సభ్యులు ఉన్నారు.

### ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ భూక్య నర్సింగ్, S/o. లింబ, R/o. రుప్లానాయక్ తండ, మానాల గ్రామం, రుద్రంగి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క ప్లాట్ నం. 61, దీని యొక్క విస్తీర్ణం: 150.00 చ॥గజలు, దీని యొక్క సర్వే నెం'లు. 366, 366/2, 366/1/2, 366/1/1/2, 366/1/1/1/2, మారుపాక గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-06-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

## దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణ చౌక్, జూన్ 19: జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కాంట్రాక్టు అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి ఏ రమేశ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8 సీఆర్‌టీ, 13 పీజీ సీఆర్‌టీ, 6 పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వెల్లడించారు. ఆసక్తి, అర్హత గల మహిళలు ఈ నెల 26 నుంచి జూలై 5వ తేదీలోగా (www. schooledu. telangna. gov. in) వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## అన్నపూర్ణ ప్రాజెక్టు నీటి విడుదల



మాట్లాడుతున్న ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి

ఇల్లంతకుంట, జూన్ 19 : మండలంలోని అన్నపూర్ణ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసినట్లు ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు రైతులు నారుమడి దున్నుకోవడానికి ఈ నీటిని విడుదల చేశారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్‌గౌడ్, సర్పంచులు తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## అభాగ్యులకు సీఎం కేసీఆర్ అండ

సిరిసిల్ల రూరల్, జూన్ 19: అభాగ్యులకు సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని సిరిసిల్ల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం సర్దాపూర్ వార్డు కార్యాలయంలో వితంతువులకు మంజూరైన ఫించన్‌ను ఆయన అందజేశారు. వృధ్యాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు మృతి చెందగా, వారి స్థానంలో భార్యలకు వితంతు పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ,మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదాతకు ఆత్మీయ సత్కారం

సిరిసిల్ల రూరల్, జూన్ 19: రక్తదానం చేసేవారు ప్రాణదాతలని తంగళ్లపల్లి ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు మోర లక్ష్మీరాజం అన్నారు. తంగళ్లపల్లికి చెందిన పయ్యావుల శ్రీనివాస్ 28 సార్లు రక్తదానం చేయగా, ఇటీవలే గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా అవార్డుతోపాటు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈనేపథ్యంలో సోమవారం ఫ్రెండ్స్ క్లబ్ భవనంలో పయ్యావుల శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు గుడ్ల రవిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జలగం ప్రవీణ్, కోడం రమేశ్, లింగాల భూపతి, నేరెల్ల నర్సింగం గౌడ్, సుద్దాల శ్రీనివాస్‌గౌడ్, మోర రాజు, బుస్స శ్రీనివాస్, సభ్యులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- సిరిసిల్లలో తెలంగాణ హరితోత్సవం



సిరిసిల్ల రూరల్: హరితోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ అనురాగ్ జయంతి, గూడూరి ప్రవీణ్, గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కళ, ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల రూరల్, జూన్ 19: రాష్ట్రం ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తున్నదని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. సోమవారం సిరిసిల్లలోని రెండో బైపాస్ రోడ్, రగుడు జంక్షన్‌లో తెలంగాణ హరితోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర పవర్‌లూం, టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరితహారం 8 విడుతల్లో సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటామన్నారు. ఇదే స్ఫూర్తితో 9వ విడుత హరితహారంలో అందరూ భాగస్వాములై, మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నీటి పారుదల శాఖ భూముల్లో మొక్కలు నాటేందుకు ప్రభుత్వం సంపద వనాలు అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంతోపాటు పర్యావరణాన్ని రక్షించేందుకు సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మంత్రి కేటీఆర్ సహకారంతో సిరిసిల్లను ఆకుపచ్చని జిల్లాగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు పోచవేణి సత్య, రెడ్యా నాయక్, రాజిరెడ్డి, మురళి, బుర్ర లక్ష్మి, దార్నం అరుణ, నేరెళ్ల శైలజ, పోచవేణి ఎల్లయ్య, రాపెల్లి దినేశ్, మ్యాన రవి తదితరులు పాల్గొన్నారు.

### 'ప్రజావాణి' ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

కలెక్టరేట్, జూన్ 19: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు, ఫిర్యాదులకు సంబంధిత అధికారులు స్పందించి, సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బీ సత్యప్రసాద్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారమార్గం చూపాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ పొన్నం కవిత, W/o. యాదగిరి, R/o. దుమాల గ్రామం, ఎల్లారెడ్డిపేట్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన కూలిపోయిన ఇల్లు H.No. 3-82, దీని యొక్క ఖాళీస్థలం, మొత్తం విస్తీర్ణం: 202.16 చ॥గజలు, దుమాల గ్రామం, ఎల్లారెడ్డిపేట్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-06-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

# టీఎల్ఎంతో అభ్యసనస్థాయి పెరుగుతుంది

- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ
- నెహ్రూనగర్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి టీఎల్ఎం మేళా



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

తెలంగాణ చౌక్, జూన్ 19: టీఎల్ఎంతో బోధన ద్వారా విద్యార్థుల్లో అభ్యసనస్థాయి పెరుగుతుందని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీచర్ లర్నింగ్ మెటీరియల్ మేళాకు హాజరై మాట్లాడారు. గుణాత్మక విద్యతోనే చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. బోధనాసామగ్రి ద్వారా అర్థమయ్యే విధంగా బోధన చేయడంతో ఆయా అంశాలపై పట్టు సాధిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయిని గుర్తించి అవసరమైన మేరకు బోధనోపకరణాలను ఉపయోగించి బోధన చేయాలని సూచించారు. మన ఊరు –మన బడి కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్ నిరుపేద విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకొచ్చి నాణ్యమైన విద్యను అందజేస్తున్నారని వివరించారు. ఇక్కడ రాష్ట్ర పరిశీలకుడు సోమిరెడ్డి, డీఈవో ఏ రమేశ్‌కుమార్, ఎంఈవో రఘుపతి, హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా

ఎల్లారెడ్డిపేట, జూన్ 19: పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదని జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. సోమవారం హరిదాస్‌నగర్‌లో నలుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.1.14 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. ఇక్కడ సర్పంచ్ తెడ్డు అమృత, ఎంపీటీసీ ఉప్పుల మల్లేశం, నాయకులు సిరికొండ నాగరాజు, పంతంగి సతీశ్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు

### ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ చేట్కూరి అరవింద్, S/o. సత్తయ్య, R/o. దుమాల గ్రామం, ఎల్లారెడ్డిపేట్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 354.53 చ॥గజలు, దీని యొక్క సర్వే నెం. 568E/2, దుమాల గ్రామం, ఎల్లారెడ్డిపేట్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-06-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.